# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

33 - పదిమంది కుష్టురోగులు

(THE TEN LEPERS)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

33 - పదిమంది కుష్టురోగులు

(THE TEN LEPERS)



## 33 - పదిమంది కుష్టురోగులు (THE TEN LEPERS)

*లూకా 17:11-19*

ఎవ్వరుకూడా కుష్టురోగుల దగ్గరకు వెళ్ళుటకు ఇష్టపడరుగదా, కారణము వారియొక్క జబ్బు అటువంటిది. ఎవరైనా వారిని తాకినప్పుడు ఆ రోగము తాకినివారికికూడా అంటుకొనును. అందువలన కుష్టురోగులు, ప్రజల నివాసప్రాంతములకు దూరముగా నివసింతురు. యేసు గురించియు ఆయన స్వస్థపరచు శక్తిని గురించియు ఓ పదిమంది కుష్టురోగులు విన్నారు. వారు యేసును చూచినప్పుడు ఆయనకు ఈ విధంగా మొర్రపెట్టుకున్నారు, "యేసూ! ప్రభువా! మాయందు దయ చూపుము." యేసు వారియొక్క మొరను విన్నాడు. ఆయన వారికి సహాయము చేయదలచి వారియొద్దకు వచ్చి వారిని బాగు చేసెను. ఆయన వారినందరిని బాగు చేసెనుగాని తమను స్వస్థపరచినందుకు ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించుటకు ఆ పదిమందిలో కేవలము ఒకడు మాత్రమే తిరిగి వచ్చెను. ఆ మనుష్యుడు, ప్రభువు తనను బాగుచేసినందులకు బహుగా సంతోషించి ఆయన ఎదుట సాగిలపడెను. మిగతావారు ప్రభువుకు "కృతజ్ఞతలు" చెప్పుట మరచినారు. యేసు నీయొక్క స్నేహితుడు మరియు రక్షకుడైనందులకు నీవు ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించావా?

ప్రార్థన

ప్రభువైన యేసూ! నీవు నాకొరకు చేసిన అనేక మంచి విషయములకొరకు నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాను. నాకొసగిన పాపక్షమాపణ కొరకు నీకు కృతజ్ఞతలు. యేసునామమున ప్రార్థించుచున్నాను. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

కీర్తనలు 118:1

"యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును."

# బైబిల్ లోని జీవులు

## కప్ప



కప్పలు చాలా అద్భుతమైన జీవులు మరియు అవి మనకు గొప్ప సహకారులుగా ఉన్నవి. మనకు హానికరమైన అనేక క్రిములను అవి తినును. అనేక కప్పల శరీరము గతుకులుగా పొడలు ఉండును. అందువలన వాటిని తాకినప్పుడు మన శరీరముకూడా అదేవిధముగా మారునని కొందరు అంటారు. కాని ఏమాత్రము నిజము కాదు.

కుష్ఠువ్యాధి కొన్నిసార్లు శరీరముపై ప్రభావము చూపును. అయితే యేసు ఒక కుష్ఠురోగిని స్వస్థపరచినప్పుడు, తన శరీరము తిరిగి బాగుపడినట్లుచూచి యేసు తనను స్వస్థపరచెనని అతడు తెలుసుకొన్నాడు. కడుపునిండా తినిన కప్ప బిగ్గరగా అరిచి పాడిన విధముగా అతడు బిగ్గరగా ప్రభువుకు స్తుతులు పాడినాడు.

# కీర్తనలు 92

1 యెహోవాను స్తుతించుట మంచిది. సర్వోన్న
తుడైన దేవా, నీ నామాన్ని కీర్తించుట మంచిది.
2 ఉదయం నీ ప్రేమను గూర్చి పాడటం, రాత్రివేళ
నీ నమ్మకత్వాన్ని గూర్చి పాడటం మంచిది.
3 దేవా, పదితంత్రుల వాయిద్యాలను స్వరమండల
ములను నీ కోసం వాయించటం మంచిది. సితారా
మీద నీ కోసం సంగీతనాదం చేయటం మంచిది.
4 యెహోవా, నీవు చేసిన పనుల మూలంగా నిజంగా
నీవు మమ్మల్ని సంతోషింపచేస్తావు. నీవు చేసిన
వాటిని గూర్చి మేము సంతోషంగా పాడుకొంటాం.
5 యెహోవా, నీవు గొప్ప కార్యాలు చేశావు. నీ
తలంపులు మేము గ్రహించటం మాకు ఎంతో
కష్టతరం.
6 నీతో పోల్చినట్లయితే మనుష్యులు బుద్ధిలేని జంతు
వుల్లాంటి వారు. మేము ఏదీ గ్రహించలేని బుద్ధిలేని
వాళ్లలా ఉన్నాము.
7 దుర్మార్గులు గడ్డిలా మొలిచినా, చెడ్డవాళ్లు అభివృద్ధి
చెందినా వారు శాశ్వతంగా నాశనం అవుతారు.
8 కాని యెహోవా, నీవు శాశ్వతంగా గౌరవించ
బడతావు.

Translated by CLCI Bible College - Nidubrolu